కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన గారాభ ఆత్మలకు బాప్‌దాదా యొక్క శుభ సంకల్పాన్ని సంపన్నం చేసే ఆత్మలకు, సంగమయుగీ బ్రాహ్మణ జీవితం యొక్క ఆస్తిపై సంపూర్ణ అధికారాన్ని ప్రాప్తింప చేసుకునే ఆత్మలకు విధాత మరియు వరదాత బాప్‌దాదా యొక్క చాలా చాలా ప్రియస్మృతులు స్వీకరించండి.

## అలౌకిక రాజ్య సభ యొక్క సమాచారం ..... 9-10-87

సర్వ ప్రాప్తుల భండారా, ఉన్నతోన్నత తండ్రి తన యొక్క సర్వ ప్రాప్తి భవ! యొక్క వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా తన స్వరాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్య సభను చూస్తున్నారు. సంగమయుగీ ఈ అతీత, శ్రేష్ట గౌరవ అలౌకిక సభ కల్పమంతటిలో అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈ రాజ్య సభ యొక్క ఆత్మిక కాంతి, ఆత్మిక కమలాసనం, ఆత్మిక తిలకం మరియు కిరీటం, ముఖంలోని మెరుపు స్థితి యొక్క శ్రేష్ట స్మృతి యొక్క వాయుమండలంలో అలౌకిక సువాసన అతి రమణీయమైనది మరియు అతి ఆకర్షణీయమైనది. ఇటువంటి సభలోని ప్రతి ఒక్క రాజ్యాధికారి ఆత్మను చూసి హర్షిస్తున్నారు.ఇది ఎంత గొప్ప సభ! ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ స్వరాజ్యాధికారి. మరయితే బ్రాహ్మణ పిల్లలు ఎంతమంది ఉన్నారు! బ్రాహ్మణుల సభనంతటినీ ప్రోగు చేయండి, ఎంత పెద్ద రాజ్య సభ అవుతుంది? ఇంత పెద్ద రాజ్య సభ ఏ యుగంలోనూ ఉండదు. సంగమయుగం యొక్క విశేషత ఇదే - ఉన్నతోన్నత బాబా యొక్క పిల్లలందరూ స్వరాజ్యాధికారిగా అవుతారు. మామూలుగా కూడా అలౌకికంలో ప్రతి తండ్రి తన పిల్లల గురించి నా ఈ బిడ్డ, రాజా బిడ్డ అని అనుకుంటారు లేదా నా యొక్క ప్రతి బిడ్డ రాజు అవ్వాలని ఆశ పెట్టుకుంటారు. కానీ పిల్లలందరూ రాజుగా కాలేరు. ఈ నానుడి పరమాత్మ తండ్రి నుండి అనుసరించినది. ఈ సమయంలో బాప్‌దాదా యొక్క పిల్లలందరూ రాజయోగులు అంటే స్వయానికి రాజులు. దీనిలో నెంబరువారీగా ఉంటారు కానీ అందరూ రాజుయోగులే, ప్రజా యోగులు ఎవరూ లేరు.బాప్‌దాదా ఈ విధమైన బేహద్ రాజ్యసభను చూస్తున్నారు. అందరూ స్వయాన్ని స్వరాజ్యాధికారిగా భావిస్తున్నారు కదా? క్రొత్తగా వచ్చిన పిల్లలు రాజ్యాధికారిగా అయిపోయారా లేక ఇప్పుడు అవ్వాలా? క్రొత్త క్రొత్త పిల్లలు కలుసుకోవటం ఇంకా నేర్చుకుంటున్నారా! అవ్యక్త తండ్రి యొక్క అవ్యక్త విషయాలు అర్థం చేసుకునే అలవాటు కూడా అయిపోతుంది. అయినా కానీ ఈ భాగ్యాన్ని మున్ముందు ఎక్కువగా అర్థం చేసుకుంటారు మేమందరం ఎంత భాగ్యవంతులం అని!

బాప్‌దాదా అలౌకిక రాజ్య సభ యొక్క సమాచారాన్ని వినిపిస్తున్నారు - పిల్లలందరి యొక్క కిరీటం మరియు ముఖంలోని మెరుపుపై అందరి ధ్యాస వద్దనుకున్నా వెళ్తుంది. కిరీటం అనేది బ్రాహ్మణజీవితం యొక్క విశేషత అయిన పవిత్రతను సూచిస్తుంది. ముఖంలో మెరుపు అనగా ఆత్మిక స్థితిలో స్థితులయ్యే ఆత్మీయత యొక్క మెరుపు. సాధారణ రీతిలో కూడా ఏ వ్యక్తిని చూసినా కానీ అన్నింటికంటే మొదట ముఖం వైపుకే దృష్టి వెళ్తుంది. ముఖమే వృత్తి మరియు స్థితికి దర్పణం. అయితే బాప్‌దాదా చూస్తున్నారు - మెరుపు అయితే అందరిలో ఉంది కానీ ఒకరు - సదా ఆత్మీయత యొక్క స్థితిలో స్థితులై ఉండేవారు అంటే స్వభావిక మరియు సహజ స్థితి

Created by Universal Document Converter

కలిగిన వారు; రెండవ వారు - అభ్యాసం ద్వారా సదా ఆత్మిక స్థితిలో స్థితులై ఉండేవారు 1. సహజ స్థితి కలిగినవారు 2. ప్రయత్నించి స్థితిలో ఉండేవారు అంటే ఒకరు సహజయోగి, మరొకరు పురుషార్థం ద్వారా యోగి. ఇద్దరి మెరుపులో తేడా ఉంది. మొదటివారిది సహజ సౌదర్యం, రెండవ వారిది - పురుషార్థం ద్వారా వచ్చిన సౌందర్యం. ఈరోజుల్లో మేకప్ వేసుకుని సుందరంగా కనిపిస్తారు కదా. సహజ సౌందర్యం యొక్క మెరుపు సదా ఏకీరసంగా ఉంటుంది, మేకప్ చేసుకున్నవారి సౌదర్యం ఒకొక్కసారి చాలా బాగా ఉంటుంది, ఒకొక్కసారి కొంచెం శాతం ఉంటుంది, ఎప్పుడూ ఏకీరసంగా అనగా ఒకేవిధంగా ఉండదు. అంటే సదా సహజ యోగి, స్వతహా యోగి స్థితిని నెంబర్‌వన్ స్వరాజ్యాధికారులే తయారుచేసుకుంటారు. పిల్లలందరి ప్రతిజ్ఞ - బ్రాహ్మణ జీవితం అంటే ఒక్క బాబాయే ప్రపంచం, ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అని. ఒక్క బాబాయే ప్రపంచం అయినప్పుడు స్వతహా మరియు సహజ యోగి స్థితి సదా ఉంటుంది కదా లేక శ్రమించవలసి ఉంటుందా? బుద్ధి అక్కడికి, ఇక్కడికి వెళ్ళడానికి మరొకటి ఏదైనా ఉంటేనే కదా వెళ్తుంది. ఒక్క బాబాయే సర్వస్వం అయితే ఇక బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? బుద్ధి ఎక్కడికీ వెళ్ళనప్పుడు ఇక ఏమి అభ్యాసం చేస్తారు? అభ్యాసంలో కూడా తేడా ఉంటుంది. 1. స్వతహా అభ్యాసం. 2. శ్రమతో చేసే అభ్యాసం. స్వరాజ్యాకారి పిల్లలు సహజ అభ్యాసిగా ఉంటారు; సహజ యోగి, స్వతహా యోగికి గుర్తు ఇదే. వారి ముఖం యొక్క మెరుపు అలౌకికంగా ఉంటుంది. ఆ ముఖాన్ని చూస్తూనే వీరు శ్రేష్ట ప్రాప్తి స్వరూప సహజ యోగి అని ఇతరులు అనుభవం చేసుకుంటారు. ఏవిధంగా స్థూల ధనం లేదా స్థూల పదవి ప్రాప్తిస్తే వారి ముఖంలోని మెరుపు ద్వారా వీరు ధనవంతులు అని లేదా వీరు ఉన్నత పదవిలో ఉన్నవారు అని ఎలా అయితే తెలుస్తుందో అదేవిధంగా ఈ శ్రేష్ట ప్రాప్తి, శ్రేష్ట రాజ్యాధికారం అంటే శ్రేష్ట పదవి యొక్క ప్రాప్తి యొక్క నషా లేదా మెరుపు ముఖం ద్వారా కనిపిస్తుంది. వీరు ఏదో పొందారు, ప్రాప్తి స్వరూప ఆత్మలు అని దూరం నుండే అనుభవం అయిపోతుంది. రాజ్యాధికారి పిల్లలందరి యొక్క ముఖం మెరుస్తూ ఈ విధంగా కనిపించాలి. శ్రమ యొక్క గుర్తులు కనిపించకూడదు. ప్రాప్తి యొక్క గుర్తులు కనిపించాలి. ఇప్పుడు కూడా కొంతమంది పిల్లల యొక్క ముఖం చూసి వీరు ఏదో పొందారు అని అనుకుంటారు మరియు మరికొందరి ముఖం చూసి ఉన్నత గమ్యమే కానీ త్యాగం కూడా చాలా ఉన్నతంగా చేశారు లేదా చాలా బాగా శ్రమిస్తున్నారు అని కూడా అంటారు. అంటే ముఖం ద్వారా త్యాగం కనిపిస్తుంది కానీ భాగ్యం కనిపించటం లేదు.

బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క ముఖం ద్వారా సహజయోగి యొక్క మెరుపు కనిపించాలి, శ్రేష్ట ప్రాప్తి యొక్క నషా యొక్క మెరుపు కనిపించాలి అని కోరుకుంటున్నారు. ఎందుకంటే ప్రాప్తుల భండారా యొక్క సంతానం మీరు. సంగమయుగీ ప్రాప్తుల యొక్క వరదాని సమయం యొక్క అధికారులు. నిరంతరం యోగం ఎలా జోడించాలి? నిరంతరం అనుభవం చేసుకుని భండారా యొక్క అనుభూతి ఏవిధంగా చేసుకోవాలి? ఇప్పటి వరకు ఇదే శ్రమలో సమయాన్ని పోగొట్టుకోకండి. ప్రాప్తి స్వరూపం యొక్క భాగ్యాన్ని సహజంగా అనుభవం చేస్కోండి. సమాప్తి సమయం సమీపంగా వస్తూ ఉంది. ఇప్పటి వరకూ కూడా ఏదొక విషయం యొక్క శ్రమలోనే ఉంటే ప్రాప్తి సమయం సమాప్తి అయిపోతుంది. అప్పుడు ప్రాప్తి స్వరూపం యొక్క అనుభవాన్ని ఎప్పుడు చేసుకుంటారు? సంగమయుగానికి మరియు బ్రాహ్మణాత్మలకు ఉన్నటువంటి వరదానం,

Created by Universal Document Converter

సర్వ ప్రాప్తి భవ! సదా పురుషార్థి భవ అనే వరదానం కాదు, ప్రాప్తి భవ అనే వరదానం. ప్రాప్తి భవ అనే వరదాని ఆత్మ ఎప్పుడూ కూడా సోమరితనంలోకి రాలేదు. అందువలన వారికి శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. ఏవిధంగా అవ్వాలో అర్ధమైందా?

రాజ్యసభలో రాజ్యాధికారిగా అయ్యేటందుకు ఏ విశేషత కావాలో అర్ధమైందా? రాజ్యాధికారులే కదా? లేక అవునా, కాదా అని ఇప్పుడు ఆలోచిస్తున్నారా? విధాత మరియు వరదాతకి పిల్లలుగా అయ్యారు. రాజు అనగా విధాత, ఇచ్చేవారు. లోటు అనేదే లేనప్పుడు ఇక తీసుకునేది ఏమి ఉంటుంది? అయితే అర్ధమైందా, క్రొత్త క్రొత్త పిల్లలు ఈ అనుభవంలోనే ఉండాలి, యుద్ధంలో సమయం పోగొట్టుకోకూడదు. యుద్ధంలోనే సమయం పోగొట్టుకుంటే అంతిమంలో కూడా యుద్ధంలోనే ఉంటారు. అప్పుడు ఏవిధంగా అవ్వవలసి ఉంటుంది? చంద్రవంశంలోకి వెళ్తారా లేక సూర్యవంశంలోనికా? నడుస్తున్నాము, చేస్తున్నాము, అయిపోతాము, చేరిపోతాము ఇప్పటి వరకు ఇటువంటి లక్ష్యాన్ని పెట్టుకోకండి. ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు. తయారవ్వవలసింది ఇప్పుడే మరియు పొందేది కూడా ఇప్పుడే ఇటువంటి ఉత్సాహ ఉల్లాసాలు కలిగిన వారే సమయానికి తమ సంపూర్ణ గమ్యానికి చేరుకోగలరు. త్రేతాయుగంలో సీతారాములుగా అవ్వడానికి ఎవరూ తయారుగా లేరు. సత్యయుగంలోకి అంటే సూర్యవంశంలోకి రావాలంటే సూర్యవంశీయులు అంటే సదా మాస్టర్ విదాత మరియు వరదాత. తీసుకోవాలనే కోరిక కలవారు కాదు. సహాయం లభిస్తే, ఇది జరిగితే చాలా మంచిది, పురుషార్థంలో మంచి నెంబరు తీసుకుంటాం అనకూడదు. సహాయం లభిస్తుంది మరియు అన్నీ జరుగుతున్నాయి అనేవారే స్వరాజ్యాధికారి పిల్లలు. ముందుకి వెళ్ళాలా లేక వెనక్కివస్తే వెనకే ఉండిపోవాలా? ముందుకి వెళ్ళేటందుకు సహజ మార్గం – సహజ యోగి మరియు స్వతహా యోగిగా అవ్వండి, ఇది చాలా సహజం. ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేనప్పుడు బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? ప్రాప్తియే ప్రాప్తి అయినప్పుడు శ్రమ అని ఎందుకు అనిపిస్తుంది? ప్రాప్తి సమయం యొక్క లాభం పొందండి. సర్వ ప్రాప్తి స్వరూపంగా అవ్వండి. అర్ధమైందా? ఒకొక్క పిల్లవాడు చివర్లో వచ్చినా కానీ, స్థాపన ఆదిలో వచ్చినా కానీ ప్రతి ఒక్కరూ మొదటి నెంబర్ అవ్వాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. రాజుగా అవ్వాలి కానీ ప్రజలుగా కాదు. మంచిది.

**నలువైపుల ఉన్న ప్రాప్తి స్వరూప ఆత్మలందరికీ, శ్రేష్ఠాత్మలకు, అలౌకిక రాజ్య సభ యొక్క అధికారి మహానాత్మలందరికీ, సదా ఆత్మీయత యొక్క మెరుపుని ధారణ చేసే విశేషాత్మలకు, సదా స్వతహా యోగి, సహజ యోగి, ఉన్నతోన్నత ఆత్మలకు ఉన్నతోన్నత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter